ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

# తెలుగు నవలా భాష

**సుంకు శివ**
పరిశోధక విద్యార్థి,తెలుగు విభాగం,హైదరాబాద్ విశ్వవిద్యాలయము
సెల్:9581551307 email:sshiva.1307@gmail.com

Article Received: 25/07/2025Article Accepted: 20/08/2025 Published Online: 21/08/2025
DOI:10.53414/Sahithyatharangini.2025.2388

**స్థూలాంశం**: వల్లంపాటి చిత్తూరు జిల్లా రొంపిచెర్లలో జన్మించాడు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడిగా వృత్తిని ప్రారంభించి, ఇంగ్లీషులో ఎం.ఏ చేసి తరువాత హైదరాబాదులోని సెంటర్ ఫర్ ఇంగ్లీష్ అండ్ ఫారెన్ లాంగ్వేజెస్ నుంచి ఎం.లిట్ పొందాడు. మదనపల్లె బీసెంట్ థియోసాఫికల్ కాలేజీలో లెక్చరర్ గా పనిచేసి పదవి విరమణ చేశాడు

వల్లంపాటి కథకుడిగా తన రచన వ్యాసంగాన్ని మొదలు పెట్టాడు. పరిష్కారం ,మిథ్య మొదలైన కథానికలు 40 దాకా ప్రచురించాడు. ఆయన రాసిన ఇంద్రధనస్సు, దూర తీరాలు నవలలు ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రికలో బహుమతులు పొందాయి. వల్లంపాటి సాహితీ విమర్శకుడిగా సుప్రసిద్ధుడు.ఆయన రాసిన కథా శిల్పం, నవలాశిల్పం,విమర్శాశిల్పం పుస్తకాలు తెలుగు సాహిత్య విమర్శకు ప్రామాణిక అనువాదకుడిగా కూడా ఆయన ప్రసిద్ధుడే. ఇంగ్లీషు నుంచి కన్నడం నుంచి తెలుగులోకి ఎన్నో గ్రంథాలు కథలను అనువదించాడు. తస్లీమా నస్రీన్ రచించిన లజ్జ,బ్రిటిష్ రచయిత "ఇ. హెచ్. కార్ "రచించిన చరిత్ర అంటే ఏమిటి? ఆయన చేసిన అనువాద రచనలలో కొన్ని ఆయన రాసిన కథాశిల్పం రచనకు 1999 సంవత్సరానికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది.ఇదే పుస్తకానికి తెలుగు విశ్వవిద్యాలయం ఉత్తమ సాహిత్య విమర్శ గ్రంథంగా ఎంపిక చేసి సత్కరించింది.

**నవలలు**: ఇంద్రధనుస్సు -1962;దూర తీరాలు -1964;మమతలు-మంచు తెరలు-1972.

**కథలు:** బండి కదిలింది, రానున్న శిశిరం, బంధాలు, జానకి పెళ్ళి, మనసులోని మల్లెలు, అల్ప సంతోషులు......ఇలా మొత్తం 35 కథలు రాశారు.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

**సాహితి విమర్శ, పరిశోధన:** కథా శిల్పం -1996, నవలా శిల్పం-1995, విమర్శా శిల్పం-2002,అనుశీలన-1985, నాటి కవులు-1963, వల్లంపాటి సాహిత్య వ్యాసాలు-1997,రాయలసీమలో ఆధునిక సాహిత్యం-సామాజిక సాంస్కృతిక విశ్లేషణ- 2006.

**అనువాదాలు:** ప్రపంచ చరిత్ర, చరిత్ర అంటే ఏమిటి ?చరిత్రలో ఏమి జరిగింది?ప్రాచీన భారతదేశ ప్రగతి,సాంప్రదాయవాదం-1998,భారతదేశ చరిత్ర-(ఆర్.ఎస్.శర్మ2002), బతుకమ్మ( కన్నడనవల) ...

-ఎన్నో సంకలనాలు,సంపుటాలకు ముందుమాటలు వ్రాశాడు.

-ఇండో-ఆంగ్ల సాహిత్యానికి సంబంధించిన సుమారు 15 పరిశోధన పత్రాలను లిటరరీ క్రిటేరియన్ వంటి పత్రికలలో ప్రచురించాడు.

**సత్కారాలు:** 1) తాపీ ధర్మారావు అవార్డు -1993,

2) కొండేపూడి సాహిత్య సత్కారం -1995,

3) తెలుగు యూనివర్సిటీ అవార్డు-1997,

4) గజ్జల మల్లారెడ్డి అవార్డు- 2000

5) కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు- 2000.

**ఇంద్రధనుస్సు నవల పరిచయం:** ఉమాపతి తల్లి సుందరమ్మ తండ్రి విశ్వనాథయ్య గ్రామం అయిన రొంపిచెర్లలో తను గౌరవం, రాజకీయాలలో నాయకుడిగా ఉండేవాడు. విశ్వనాథయ్య తండ్రి రామనాథయ్య చెల్లెలు రత్నమ్మ.రామానాథయ్య తండ్రి సుబ్బావదానులు.వీళ్లు బ్రాహ్మణులు కాని వారి కుటుంబం ఏనాడు వృత్తి చేత బ్రాహ్మణులు కారు.వారి వృత్తి ఏనాడు వ్యవసాయమే!విశ్వనాథయ్య గారు మెట్రిక్ పాసై మదనపల్లె కాలేజీలో చేరడానికి వెళ్ళాడు. అక్కడ ఆ ప్రాంతంలో ఒక్క మదనపల్లెలోనే ఉండేది. కాలేజీ అనంతపురం, కర్నూలు,కడప,ప్రాంతాల నుంచి కూడా మదనపల్లె కాలేజీకి విద్యార్థులు వచ్చేవారు.ఆ కాలంలో మదనపల్లె కాలేజీలో చదవడమే గొప్ప. తను చదివిన పుస్తకాలు తనలో ఒక కల్లోలాన్ని లేపాయి. కాలేజీ చదువుతూ

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

విశ్వనాథయ్య పూర్తిగా మారిపోయాడు. రాజకీయ నాయకుడు అయినాడు. రాజకీయాలు అతి ప్రమాదకరమైనవి. అందులో పైకి రావాలంటే ఒక్క ఆత్మశుద్ధి చాలదు. ఇంకెన్నో కావాలి. కానీ అవి విశ్వనాథయ్యకు లేవు. రాజకీయాలు ఏనాడు మధ్యతరగతి కుటుంబీకునికి కలిసి రాదు. చివరికి విశ్వనాథయ్యకు పెళ్లి చేస్తే ఇంట్లో ఉంటాడని దారికి వస్తాడని అనుకున్నాడు. కానీ విశ్వనాథయ్య తిరగని సభంటు ఏమి లేదు. చివరకు తండ్రి రామనాథయ్య చనిపోయిన చూడడానికి రాలేదు.అపుడు జైల్లో ఉన్నాడు. జైల్లో నుంచి ఆయన కన్నీరు పెట్టుకున్నారు. భార్య సుందరమ్మను చూసి కడుపు చెరువైపోయింది.1947లో స్వరాజ్యం వచ్చింది. స్వాతంత్ర దినం రొంపిచెర్లలో బ్రహ్మాండమైన సభ జరిగింది.ఆనాటి సభకు విశ్వనాథయ్య గారు అధ్యక్షులు.అదే వారి జీవితంలో మరువలేని సంఘటన.రోజురోజు వారి స్నేహితులు విశ్వనాథయ్యను దూరం పెట్టడం అది గమనించిన విశ్వనాథయ్య రాజకీయాల నుండి బయటకు వచ్చారు.విశ్వనాథయ్య చెల్లెలు రత్నమ్మ భర్త చనిపోయాడు. ఆమెకు ఒక కూతురు పేరు శారద చెల్లెలు ఇప్పుడు పుట్టింట్లోనే ఉంటుంది.ఉమాపతి మద్రాస్ లో బి.ఏ ఫైనలియర్ చదువుతున్నాడు.

విశ్వనాథయ్య తన కొడుకు చెడిపోయాడు అని ఆలోచిస్తూ బాధపడుతూ పొలం కాడ ఉంటాడు.ఆయనను చూసిన ప్రకాశం విషయం తెలుసుకుని మద్రాస్ పోతాడు. అక్కడ ప్రకాశం స్నేహితుడు సారధితో కలిసి విమల గురించి తెలుసుకుంటారు.విశ్వనాథయ్య ప్రకాశంకు శారదని ఇచ్చి పెళ్లి చేయాలని అనుకుంటాడు.ఆ విషయం రత్నమ్మకు తెలిసి తిట్టుకుంటుంది .తన కూతురును ఉమాపతికి ఇచ్చి ఆస్తిని అనుభవించవచ్చని రత్నమ్మ ఆలోచన.

ప్రకాశంను జగన్నాథరావు పిలిపించి ఇందిరను పెళ్లి చేసుకోమని చెబితే ప్రకాషం ఒప్పుకోడు.అందుకు జగన్నాథరావు కోపం తెచ్చుకొని తిడతాడు. ఇందిర మాత్రం ప్రకాషంను అన్నయ్య అని పిలిచి తాను భానుమూర్తిని ప్రేమిస్తున్న విషయం చెబుతుంది.భానుమూర్తి హై స్కూల్ టీచర్ గా పని చేస్తుంటాడు. ప్రకాషంకు మిత్రుడు చివరికి ఇందిర జగన్నాథరావు తన తండ్రికి చెప్పకుండా భానుమూర్తితో లేచిపోతుంది. ఉమాపతికి స్త్రీ స్వేచ్ఛగా ఉండాలి కానీ పెళ్లి ఎందుకు పెళ్లి అంటే చిరాకు పడతాడు. విమల ఒకరోజు ఉమాపతిని విడిచి పోతున్నాను అని చెబితే ఉమాపతి ప్రశ్నిస్తాడు.అందుకు విమల వచ్చినప్పుడు అడగలేదు కానీ పోయేటప్పుడు ఎందుకు అడుగుతున్నావు అని ఇద్దరు కాసేపు కొట్లాడతారు.ఉమాపతి విమల ఇష్టాన్ని చివరకు కాదనడు విమల పోతుంది.ఏకాంకి అవుతాడు. ఏమీ అర్థం కాక బాధపడుతూ ఉంటాడు.డబ్బు కూడా ఉండదు. కొన్ని రోజులకు ఉమాపతి తన సొంత ఊరికి పోయి తప్పు తెలుసుకున్నట్టు ఉటాడు.

మరుసటి రోజు ఇంట్లో నుంచి 300 రూపాయలు తీసుకొని ఉమాపతి మద్రాస్ పారిపోయాడు.ఎక్కడికి వెళ్లాడు అని తల్లిదండ్రులు బాధపడతారు. జగన్నాథరావు మాత్రం ప్రకాశం పై కక్ష కట్టి ప్రకాశం పొలం పక్కన భావి దగ్గర జగన్నాథరావు పొలంలో బోరుబావి తీస్తుంటాడు.ప్రకాశంకు ఆ బావి వలన తన బావి ఇంకి పోతుంది అని బాధపడుతాడు.కాని ఏమి చేయలేడు. బోరుబావి తవ్విస్తున్నప్పుడు మధ్యలో బండరాయి అడ్డు వచ్చి అగిపోతుంది.ప్రకాశం సంతోషపడతాడు.ఆ పని ఆగిపోయినందుకు.

రొంపిచెర్లలో మాత్రం ప్రకాశం శారద పెళ్లి చేసుకుంటారు. భానుమూర్తి ఇందిర వాళ్ళ పెళ్లి పనులు చూస్తారు. సారధి తన భార్య సౌదామిని కోసం పెళ్లికి రాలేనని చెబుతాడు. ఇలా ప్రకాశం,సారధి, భానుమూర్తి,ఉమాపతి, విమల, ఇందిర, శారద సౌదామిని మీరు ఎనిమిది మంది కలిసి జీవిత ఆకాశంలో ఇంద్రధనస్సు లాగా ఉంటారు.

**పాత్రలు:** విశ్వనాథయ్య, సుందరమ్మ,శారద,రత్నమ్మ,ప్రకాశం,సారధి,భానుమూర్తి,జగన్నాథరావు,ఇందిర,రాముడు, చక్రవర్తి, సునంద.

1. **<u>ఉమాపతి</u>:** బి.ఏ ఫైనలియర్ మద్రాసులో చదువుతున్నాడు. ఒకసారి ఉమాపతి మద్రాస్ నుంచి సొంత గ్రామం రొంపిచెర్లకు వచ్చాడు. ఆయన కోసం మరదలు శారద ఎదురుచూస్తూ ఉంటుంది.ఉమాపతి కోసం తండ్రి విశ్వనాథయ్య.బండి పంపిస్తాడు ఉమాపతి వస్తాడు. అతను తల్లిదండ్రులను పలకరించి శారదను చూసి వర్ణించి సరసాలు ఆడి మళ్లీ కొన్ని రోజులకు మద్రాస్ వెళ్ళిపోతాడు. ఉమాపతి రొంపిచెర్లలో ఉన్నప్పుడు విమల మద్రాస్ నుంచి ఉత్తరం రాసి పంపిస్తుంది. విమల ఉమాపతికి మద్రాస్ లో పరిచయం ఉండేది. ఆ ఉత్తరం విశ్వనాథయ్య చూసి నివ్వెర పోతాడు. కొడుకు మీద పెట్టుకున్న ఆశలు అన్ని మరిచిపోతాడు. ఒకరోజు నమ్మకంగా వరుసకు అయిన ప్రకాశంతో చెప్పి బాధపడతాడు. ప్రకాశం ఓదారుస్తాడు. శారదను ఉమాపతికి ఇచ్చి వివాహం చేస్తే ఆస్తి అనుభవించవచ్చని( తల్లి రత్నమ్మ )అనుకుంటుంది. కాని ఉమాపతి తల్లిదండ్రులకు ఇష్టం ఉండదు.రత్నమ్మ ఉత్తరాలు రాసి తన అల్లుడు ఉమాపతికి పంపుతుంది.కానీ ఉమాపతి నుంచి ఒక ఉత్తరం కూడా రత్నమ్మకు రాదు.అందుకు రత్నమ్మ తిట్టుకుంటుంది.విమల,ఉమాపతి ఇద్దరు మద్రాస్ లో రూమ్ తీసుకొని ఎంజాయ్ చేస్తుంటారు.ఉమాపతికి పెళ్లి అంటే ఇష్టం ఉండదు చిరాకు పడతాడు. విమల కూడా అలాగే అనుకుంటుంది. ఇద్దరు పెళ్లి చేసుకోకుండా ఎంజాయ్ చేస్తుంటారు. ఉమాపతి బిఏ ఫైనల్ ఇయర్ ఎగ్జామ్ ఫీస్ కూడా కట్టకుండా ఉంటాడు. విమల కూడా(మెడికల్ )కాలేజి ఫీజ్ కట్టకుండా అలాగే ఉంటుంది. ఉమాపతి దగ్గర ఇంటి నుంచి పంపిన డబ్బు అంతా ఖర్చు అవుతుంది. అప్పుడు విమల ఉన్నట్టుండి నేను వెళ్ళిపోతున్న అని చెబుతుంది. ఉమాపతికి కోపం వచ్చి గోడకు దొబ్బుతాడు విమల కింద

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

పడుతుంది.భయపడిపోయిన ఉమాపతి విమలను లేపి చూసి తన ఎక్కడకు వెళ్లాలో బండి పిలిచి పంపిస్తాడు. ఉమాపతి ఇక ఒంటరిగా రూమ్ లో ఉంటూ ఆలోచిస్తూ బాధపడతాడు.ఇన్ని రోజులు విమల దగ్గరే ఉన్నది. ఇప్పుడు ఏకాంకిని అయ్యానని ఏడుస్తూ బాధపడతాడు. తన దగ్గర డబ్బు కూడా అయిపోయింది. ఉమాపతి రోడ్డు మీద పోతుంటే సారధి చూసి పలకరించి ఇద్దరు టీ తాగుతారు. ఉమాపతి జరిగినదంత సారధికి చెబుతాడు. సారధి నేను ముందే అనుకున్నాను. అని ఇప్పుడు విమల మరో డబ్బున్న వేరే అతనితో ఉంటుంది అని సారధి ఉమాపతికి చెబుతాడు.ఉమాపతికి అర్థం కాక  సారధి చెప్పే మాటలు వినక తప్పలేదు .కొన్ని రోజులకు ఉమాపతి ఊరికి పోయి తప్పు తెలుసుకున్నట్టు మంచిగా ఉంటాడు. అప్పుడే శారదను ప్రకాశం పెళ్లి చేసుకుంటున్నట్టు తెలుస్తుంది. ఉమాపతి ఆశ్చర్యపోతాడు. ఒకసారి ప్రకాశంను కలిసి పొలం గట్టు వద్దకు మాట్లాడుకుంటూ పోతారు. ప్రకాశం శారద గురించి తెలియనట్టుగా ఉమాపతితో ఉంటాడు. శారద గురించి అంతా తెలిసే చేసుకుంటున్నావా అని శారద గురించి తప్పుగా ఉమాపతి అన్నాడు. ప్రకాశం శారద గురించి నీవు మాట్లాడకు అని చెప్పి హెచ్చరించాడు. మరుసటి రోజు ఇంట్లో నుంచి 300 రూపాయలు తీసుకొని ఉమాపతి పారిపోతాడు ఎక్కడికి వెళ్ళాడో ఎవరికి తెలియదు అంతా వెతికిన ఊరిలో ఎక్కడ కనబడలేదు. విశ్వనాథయ్య భార్య సుందరమ్మ బాధపడ్డారు. పోతే పోనీ మళ్ళీ ఏదో ఒక రోజు వస్తాడులే అని అతని రాక కోసం ఎదురుచూస్తూ ఉంటారు. ఉమాపతి మాత్రం మద్రాస్ లో తిరుగుతూ ఉన్నాడు. కాని ఇంతకు ముందు విమల ఉండేది ఇప్పుడు లేదు అని బాధపడ్డాడు.సారధి ఒకసారి రోడ్డు మీద కనబడ్డాడు. ఉమాపతి ఏమైందని అడిగితే తనని ఉద్యోగం నుంచి తీసేసారని ఉద్యోగం వెతుకుతూ ఉన్నానని ఊరికే ఉన్నప్పుడు పుస్తకాలు రాస్తాను అని చెబుతాడు.

ఉమాపతి సారధికి 50 రూపాయలు ఇస్తాడు. ఒకసారి ఉమాపతికి విమలనే గుర్తు రావడం అతనికి ఏమీ అర్థం కాక గడ్డం పెంచుకొని వీధుల వెంట తిరుగుతూ తన దగ్గర ఉన్న డబ్బులు కూడా అయిపోయాయి. మనశ్శాంతి కోసం బీచ్ దగ్గరికి పోతే అక్కడ ఇద్దరు పిల్లలు ఆడుకుంటూ బాలు ఉమాపతి ముందర వేస్తారు.ఉమాపతికి కోపం వచ్చి బిల్లును బీచ్ లో వేస్తారు. అది గమనించిన ఆ పిల్లల తల్లిదండ్రులు డాక్టర్ చక్రవర్తి,సునంద వచ్చి ఉమాపతిని చూసి పరిచయం చేసుకున్నారు. ఉమాపతికి మాత్రం సునందను చూస్తే విమలనే గుర్తు రావటంతో అలాగే ఊహించుకుంటూ రూమ్ కు పోతాడు. ఆకలి అవుతుంది కానీ డబ్బులు ఉండవు. అటువైపు పోతున్న సారధి ఉమాపతిని చూసి పలకరిస్తాడు. ఉమాపతి కారులో ప్రయాణిస్తున్న సారధిని,పక్కన ఉన్న ఆమెను చూసి ఆశ్చర్యపోతాడు. ఉమాపతికి సారధి తన గురించి చెబుతాడు. మొన్న నా ఉద్యోగం ఊడింది. కష్టాలంటే గాని ఆకలి అంటే గాని నాకంతక ముందు సరిగా తెలీదు. చాలా రోజులు కడుపులో కాళ్లు పెట్టుకొని పడుకున్నాను. చివరికి ఓ కంపెనీలో ఉద్యోగం దొరికింది ఈ లోగా నాకు సౌదామినితో పరిచయం ఏర్పడింది ఆవిడ మా కంపెనీలో ప్రొప్రయిటరు కూతురు నన్ను చాలా గాఢంగా

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

ప్రేమించింది. అని నేను కూడా ప్రేమించాను అని చెబుతాడు. ఓసారి కలుద్దాం అని సారధి ఉమాపతికి చెప్పి వెళ్ళిపోతాడు. ఉమాపతి రూమ్ లో జ్వరం వచ్చి బాధపడుతూ ఉంటే సారధి వచ్చి చూసి హాస్పిటల్ కు తీసుకొని పోతాడు. విచిత్రం ఏంటంటే అక్కడే నర్సుగా విమల చేస్తుంది. సారధి విమలను చూసి కొన్ని రోజులు సెలవు పెట్టుకో అని చెబితే విమల ఎందుకు అని ప్రశ్నిస్తుంది. అప్పుడు సారధి ఉమాపతి గురించి చెబితే ఆమె బాధపడుతుంది.విమల సెలవు గురించి డాక్టర్ కోసం ఎదురుచూస్తుంది. కానీ డాక్టర్ రాడు. అప్పుడు సునంద నీవు ఒకసారి ఉమాపతిని చూసిరా అని చెబుతుంది. అప్పుడు విమల బెడ్ మీద అనారోగ్యంతో పడుకున్న ఉమాపతిని చూసి కన్నీరు పెట్టుకుంటుంది. అతని తల మీద చేయి పెడుతుంది. ఆ స్పర్శ వల్ల ఉమాపతి కళ్ళు తెరిచి చూస్తే విమల ఉంటుంది. ఉమాపతి వచ్చావా విమల నీవు ఇక్కడే నర్సుగా ఉన్నావా అని అడిగి బాదపడుతూ ఒక విషయం నేను నిన్ను పెళ్లి చేసుకుంటాను నీకు ఇష్టమే కదా అని అడిగితే విమల పెళ్లి చేసుకోలేను అని బాధపడుతూ పరిగెడుతుంది. సునంద విమలను చూసి ఆమెను ఓదారుస్తుంది. ఉదయం పోయి ఉమాపతి అంటే ఇష్టం అని చెప్పు అని సునంద చెబితే సరే అని అంటుంది. కానీ ఉదయం ఉమాపతి హాస్పిటల్ లో లేడు అని సునంద చెబితే విమల బాధపడుతూ బయటకు పరిగెడుతుంది

**2) ప్రకాషం:** ప్రకాశం తన ఊరిలోనే రొంపిచెర్లలో పొలం పనులు చూసుకుంటూ ఉంటాడు. ఎంతో కొంత చదువుకున్నాడు. విశ్వనాథయ్యకు వరుసకు అవుతారు. ఒకసారి విశ్వనాథయ్య తన బాధను నమ్మకంగా ఉన్న ప్రకాషంతో చెప్పి బాధపడతాడు. ప్రకాశం మద్రాస్ వెళ్లి ఉమాపతి గురించి తెలుసుకుంటాడు. తిరిగి ఊరికి ప్రయాణం చేస్తాడు. వచ్చాక విమల, ఉమాపతి మధ్య జరిగే పరిస్థితి గురించి చెబుతాడు. ప్రకాశం తన స్నేహితుడుతో కలిసి విషయం తెలుసుకుని వస్తాడు. శారదను ప్రకాషంకు ఇవ్వాలని ఒంటరిగా కూర్చున్న ప్రకాషంను విశ్వనాథయ్య వెళ్లి శారదను నీకు ఇవ్వాలని నీవు మాకు తెలిసిన వాడివని నమ్మకస్తుడవని చెబుతాడు. ప్రకాశం అందుకు సరే అంటాడు.శారదకు నేనంటే ఇష్టమేనా లేకపోతే ఉమాపతి అంటే ఏమైనా ఇష్టమేమో అని విశ్వనాథయ్య గారికి చెప్పితే అలా ఏమీ లేదు నీకు ఇష్టమంటే తన గురించి నేను తెలుసుకుంటాను అని విశ్వనాథయ్య చెబుతాడు. రత్నమ్మకు శారదను ప్రకాషంకు ఇవ్వాలని ఇష్టం లేదు.ఎలాగైనా శారదను ప్రకాషంకు ఇవ్వకుండా చేయాలని కడుపుతో ఉన్నట్టు శారదను నమ్మిస్తుంది.శారద బాధపడుతుంది తల్లి ఈ విధంగానైనా పెళ్లి జరగదని అనుకుంటుంది. శారద ఒకరోజు అర్ధరాత్రి ప్రకాషం ఇంటికి ఒంటరిగా వచ్చి తనను ఉమాపతి మలినం చేశాడని కడుపుతో ఉన్నానని చెప్పి బాధపడుతుంది. ప్రకాషంతో నీవు ఇష్టంగా మనస్పూర్తిగా అయితే ఒప్పుకోలేదు కదా నాకు నీవు అంటే ఇష్టం నేను నీకు ఇష్టమా కాదా నీవు చేయని తప్పుకు ఎందుకు బాధపడుతున్నావు. ఆ తప్పుచేసి వెళ్లిన వెధవ ఉమాపతిది.ప్రకాశం శారద దగ్గరకు వచ్చి నుదుట మీద ఒక ముద్దు పెట్టుకుంటాడు. శారద ప్రకాషంను కౌగిలించుకుంటుంది.అపుడే ఆ

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

గది తలుపులు ఎవరో శబ్దం చేస్తూ ఉంటారు.తలుపులు తెరవగానే విశ్వనాథయ్య భార్య సుందరమ్మ శారదకు అన్యాయం చేసిన ఉమాపతి గురించి చెప్పిన మాటలు విని చాలా బాధపడతారు.సుందరమ్మ ఉమాపతిని తిడుతుంది.ఇంత అన్యాయం జరిగిన శారదను ప్రకాశం అంగీకరించడం చాలా సంతోషంగా చిన్నవాడైన ప్రకాషంకు విశ్వనాథయ్య కృతజ్ఞతలు తెలుపుతారు. విశ్వనాథయ్య నేను నీకు తీరని ద్రోహం చేసిన వాడుతుంటి శారద విషయం తెలియకుండా పెళ్లి చేసింటే అని విశ్వనాథయ్య బాధపడతాడు.

మరుసటి రోజు శారద మామ అయిన కృష్ణయ్యతో పక్క ఊరికి వెళుతుంది.అక్కడ హాస్పిటల్ లో శారద కడుపుతో లేదు అని తెలిసి సంతోషంతో ఉత్తరం రత్నమ్మకు రాస్తుంది. కానీ రత్నమ్మ కుటుంబ సభ్యులకు ఎవరికి చెప్పదు.కొన్ని రోజులకు శారద వచ్చి అందరికీ చెప్పి సంతోషపడుతుంది.ప్రకాశంకు చెబుదామంటే తనకడుపు లేకపోయినా తాను మలినం అయ్యానని చెప్పటానికి ఇబ్బంది పడుతుంది. రత్నమ్మ ఇంకొక ఆలోచన చేసి ప్లాన్ చేస్తుంది. రొంపిచెర్లలో జగన్నాథరావు అనే కుట్ర రాజకీయ నాయకుడికి రత్నమ్మ జగన్నాథరావు కూతురు ఇందిరను ప్రకాషంకు ఇస్తే నీకు అల్లుడు అవుతాడు. రాజకీయాలలో నీకు పోటీ కూడా ఎవరు రారు అని చెబుతుంది. జగన్నాథరావు వాళ్ళ పని వాళ్ళతో ప్రకాషంను పిలుచుకురండి అని చెబుతాడు.ప్రకాశం ఎందుకు అని అడుగుతాడు పనివాళ్ళు నీకు కబురు చేయమన్నారు అంతే అంటారు. ఆయన మాట గౌరవించి ప్రకాషం జగన్నాథరావు ఇంటికి పోతాడు. తన కూతురు ఇందిరను నీకు ఇవ్వాలని అనుకుంటున్న ప్రకాషం నీకు ఇష్టమేనా అంటాడు. నాకు ఇష్టం లేదండి నేను ఒకరికి మాట ఇచ్చాను. వారితో పెళ్లిచూపులు కూడా అయిపోయాయి అంటాడు. దీనికి జగన్నాథరావు నాకు తెలుసు ఆ విశ్వనాథయ్య కోడలు శారదే కదా అంటాడు.అవును అంటాడు ప్రకాషం. ఇందిరను నేను చేసుకోలేను అని చెప్పి వెళ్ళిపోతాడు. జగన్నాథరావు ఆ ఊరిలో తాను ఒక రాజకీయ నాయకుడిగా ఉండి ఎన్నో కుట్రలు కుతంత్రాలు చేస్తాడు. ఇప్పుడు ప్రకాషం చెప్పిన మాటలకు ఎన్నో విధాలుగా తిట్టుకుంటాడు. విశ్వనాథయ్య పొలం గట్టు దగ్గర ఒంటరిగా ఆలోచిస్తూ బాధపడుతుంటే ప్రకాషం ఏమైందని అడిగితే ఉమాపతి గురించి అని చెబితే ఊరికి రమ్మనండి ఉమాపతి ఇక్కడ ఉంటే పనులు చూసుకుంటాడు కదా అని ప్రకాశం చెబుతాడు. ఉమాపతి వస్తే ప్రకాషం, శారద పెళ్లి జరగనీయడు అని అనుకుంటాడు. ప్రకాశం ఇంటికి భానుమూర్తి రోజు హైస్కూల్ టీచర్ గా చెప్పి వచ్చిన తరువాత ప్రకాశం తోనే ఉంటాడు.అప్పుడు ఇందిర కూడా వచ్చి ముచ్చట్లు పెడుతుంది. ఇందిరకు భానుమూర్తి అంటే ఇష్టం భానుమూర్తికి ఇందిర అంటే ఇష్టం. కాని జగన్నాథరావు ఎక్కడికి వెళ్లావు అని ఇందిరను అడిగితే ట్యూషన్ కి పోయాను అని చెబుతుంది. జగన్నాథరావు వద్దు పోవాకు అంటాడు కాని ఇందిర తండ్రికి తెలియకుండా తల్లికి చెప్పి పోతూ ఉంటుంది.జగన్నాథరావు ప్రకాషం పై కుట్ర చేయాలని పొలంగట్టు మీద కోసి కుప్ప వేసిన చేనుకు నిప్పు అంటించాలి. అని ఆ పనిని రాముడికి చెప్పాడు.అతను మొదట భయపడ్డాడు కానీ జగన్నాథరావు అతనికి వంద రూపాయలు ఇచ్చాడు. వాడు ఆ డబ్బులు చూసి

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

నిప్పు అంటించడానికి ఒప్పుకున్నాడు. ఆరోజు రాత్రి భోజనాల తర్వాత బండమీద కావలికి కాస్త ఆలస్యంగా ప్రకాషం బయలుదేరుతాడు. ప్రకాషం బండ వద్దకు చేరే సరికి కుప్పకు నిప్పంటించడానికి సిద్ధమవుతున్న రాముడిని చూసి పట్టుకుని కొట్టాడు.అప్పుడు రాముడు నాకు ఏమీ తెలీదు బాబు నేను జగన్నాథరావు చెబితే చేశాను అని కాళ్ళ మీద పడ్డాడు. ప్రకాషం అతన్ని క్షమించి వదిలి వేశాడు.

ప్రకాశానికి దండం పెట్టి రాముడు వెళ్లిపోయాడు.రొంపిచెర్లలో ప్రకాషంకు ఎలాగైనా ఇబ్బందులు పెట్టాలని జగన్నాథరావు ప్రకాషం పొలం పక్కన ఉన్న తన పొలంలో బోరు తవ్వుటకు ప్రయత్నం చేస్తాడు. మరొకవైపు జగన్నాథరావు కూతురు లేచిపోతుంది.ఊరిలో అందరికీ తెలుస్తుంది. కొన్ని రోజుల తర్వాత ఇందిర స్వయంగా ఫోన్ చేసి నేను క్షేమంగా ఉన్నానని భానుమూర్తి అంటే ఇష్టంతోనే లేచిపోయానని చెబుతుంది. తల్లి సంతోషిస్తుంది.కాని తండ్రి కోపంగా ఇంటికి కూడా రానివ్వడు. పంచాయతీ ఎన్నికలు జరుగుతుంటాయి. జగన్నాథరావు నిలబడతాడు అవతలి వైపు విశ్వనాథయ్య నిలబడతాడు. ప్రకాశం విశ్వనాథయ్యకు తోడుగా రాజకీయాలలో ముందుండి పంచాయతీ ఎన్నికల్లో ప్రచారం చేసి చివరకు ఎన్నికలో విశ్వనాథయ్యనే గెలుస్తాడు. అది చూసిన ఊరు ప్రజలు సంతోషపడతారు.జగన్నాథరావు కోపం కట్టలు తెంచుకుంటుంది. కానీ ఎన్నికల ఫలితాలు వచ్చినప్పుడు తాను ఓడిపోయానని పక్క ఊరికి పోతాడు. ఊరిలో ప్రకాషం శారద పెళ్లి చేసుకుంటారు. సారధి ప్రకాశం పెళ్లికి రాలేనని తన సౌధామిని ఎండలకు తట్టుకోలేదని పోస్టులో ఉత్తరం రాస్తాడు. ఒక రకంగా చూస్తే ప్రకాషం,సారధి భానుమూర్తి, ఉమాపతి,నలుగురు జీవిత చతుర్భుజంలో నాలుగు కోణాలు.కానీ అన్ని కోణాలు సమానమైనవి కావు. ఒక్కొక్కరి జీవిత దృక్పథం ఒక్కొక్క రకమైంది. ఉమాపతి జీవితంలో పోరాడి వెళ్లిపోయాడు. సారధి ఆదర్శాల్ని ఉత్తమ అభిరుచుల్ని వదిలి జీవితంతో రాజీ పడ్డాడు. ఇలా చివరకు ఒకరికొకరు కొందరు జీవితంలో ఎదిగారు కొందరు ఓడిపోయారు. ప్రకాషం, సారధి, భానుమూర్తి,ఉమాపతి,విమల,సౌదామిని, ఇందిర,శారద, వీళ్ళు 8 మంది జీవితాలు ఆకాశంలోని ఇంద్రధనుస్సులో వెళ్లి విరిసాయి.

**భాషా పదాలు:** **1)** ఇతూరి- పదాన్ని చిత్తూరులో వాడతారు కాని కడప, కర్నూల్,అనంతపురంలో వాడరు.ఇతూరి పదానికి "ఇసారికి "అని మహబూబ్ నగర్ ప్రాంతంలో వాడతారు.

2) మడివద్ద- వరి పైరు అని చిత్తూర్ లో వాడితే మహబూబ్ నగర్ ప్రాంతంలో వరి చేను అనే అర్థంలో వాడతారు.

3) బాణాకర్ర-అంటే చిత్తూర్ లో వంటకాల్లో ఉపయోగించేది.మహబూబ్ నగర్ ప్రాంతంలో గరిటె,తెడ్డు అని వాడతారు.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

4) వాకిలి-అంటే చిత్తూర్ లో తలుపు ముందర అని, మహబూబ్ నగర్ ప్రాంతంలో కూడా ఇదే విధంగా వాడతారు.

5) ఆదరంతోనే-అంటే చిత్తూర్ లో బాగా చూసుకున్నారు అని , మహబూబ్ నగర్ ప్రాంతంలో

కూడా గౌరవంగా అనే అర్థంలో వాడతారు.

6) నత్త నడక-అంటే నిదానంగా అని చిత్తూర్ లో వాడితే, మహబూబ్ నగర్ ప్రాంతంలో నెమ్మదిగా,నిదానంగా అని వాడతారు.

7) ఒలకపోసింది-అంటే పారపోసింది అని చిత్తూర్ లో వాడితే , మహబూబ్ నగర్ ప్రాంతంలో కూడా పారపోసింది,బోర్ల పోసింది అని వాడతారు.

8) మెదపలేదు-అంటే కదలలేదు అని చిత్తూర్ లో వాడితే, మహబూబ్ నగర్ ప్రాంతంలో కదలలేదు అని వాడతారు.

9) దొల్ల-అంటే కొలమానంలో ఒకటి అని చిత్తూర్ లో వాడతారు.

10) బెరుకు బెరుగ్గా -అంటే భయం భయంగా అని చిత్తూర్ లో వాడతారు, మహబూబ్ నగర్ ప్రాంతంలో భయం అనే వాడతారు.

11) చివ్వున -వెంటనే అని చిత్తూర్ లో వాడతారు.

12) మోడుబారిన-ఎండి పోయిన అని చిత్తూర్ లో వాడతారు.

13) తతంగం-కార్యక్రమం అని చిత్తూర్ లో వాడతారు, మహబూబ్ నగర్ ప్రాంతంలో కార్యక్రమం అని వాడతారు.

14) దోవ-దారి అని చిత్తూర్ లో వాడితే, మహబూబ్ నగర్ ప్రాంతంలో దారి అని వాడతారు.

**ఉపయుక్త గ్రంథం:**

వెంకటసుబ్బయ్య ,వల్లంపాటి.2009.వల్లంపాటి నవలలు,సాయి బాండ్స్ ప్రింట్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ చెన్నయ్